నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం ఆగస్టు 05. 2024 www.navatelangana.com

మరికల్ గ్రామజానపద కళాకారుల ఎంపిక

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర జానపద కళాకారుల అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మరికల్ గ్రామంలో గ్రామ జానపద కళాకారుల గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించి ఎన్నుకున్నట్లు జిల్లా జానపద కళాకారుల సంయుక్త కార్యదర్శి తుపాకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కావలి చిన్న కోటయ్య ప్రధాన కార్యదర్శిగా బీరం చంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా దాసరి వెంకటస్వామి కోశాధికారిగా ఈశ్వర్ ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, సహాయ కార్యదర్శిగా పుట్ట లింగస్వామి ,కార్యవర్గ సభ్యులు శివలక్ష్మి, అనురాధ, కళావతి, పుట్టరాముడు,తప్పెట ముత్యాలు,బొల్లెరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జానపద కళాకారుల సంఘం.జిల్లా. సంయుక్తకార్యదర్శులుతుపాకుల వెంకటేష్,కాటేపాగనరసింహ. జిల్లా సలహాదారులుమల్లేష్,జిల్లాకార్యవర్గ సభ్యులు.గడ్డం యాదగిరి,.ప్రధాన కార్యదర్శి.డి కేశవులు. సంయుక్త కార్యదర్శి. సవాద ఊసన్న గౌడు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం 'సీఎం సహాయనిధి'

• మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ



నవతెలంగాణ- మహమ్మదాబాద్

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. ఆదివారం నంచర్ల లో చౌదర్పల్లి గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు ప్రైవేట్ హాస్పిటల్ లో నాణ్యమైన వైద్యం అందించి నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు ముకుందం,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ డిఫెన్స్ అకాడమీ ప్రారంభం



నవతెలంగాణ - మహబూబ్ నగర్

బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాబ్ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో గల ఎస్ఎం కన్వెన్షన్ హాల్లో బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాబ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ఈ సందర్భంగా బ్రైట్ ఫ్యూచర్ అకాడమీ డైరెక్టర్ కలీం గారు కొత్వాల్ గారిని వేదికపైకి ఆహ్వానించి సన్మానించారు. కొత్వాల్ మాట్లాడుతూ దేశానికి సేవ చేయడానికి డిఫెన్స్ అకాడమీ ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ హయంలో మన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి న్యాయకత్వంలో స్కిల్ డెవలప్మెంట్ లాంటి ఎన్నో కార్యక్రమాలు విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి మంచి భావ్యతును ఏర్పరిచేలా కార్యక్రమాలు చేపడుతుందని గుర్తు చేసారు. మహబూబ్ నగర్ లో డిఫెన్స్ అకాడమీని ఏర్పాటు చేసిన బ్రైట్ ఫ్యూచర్ అకాడమీ డైరెక్టర్ కలీంని అభినందించారు.

అంతర్జాతీయస్థాయి కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 11వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో డ్రాగన్ కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఆర్గనైజర్ బీమా ఉదయ్ నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి కింగ్ షటోకాన్ కరాటే దు ఇండియా ఫౌండర్ సీనియర్ కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రి తో శిక్షణ పొందుతున్న సోఫియాన్ అలీ ,సాబీర్ భాష , అమం అలీ, అప్స, ఆయేషా, ఉమేరా బేగం, అజ్మాట్ ఫాతిమా, మహమ్మద్ హర్షద్ ఖాన్, నిఖిల్ ,తనీష్ , ఒమే కిబ్రా బేగం, మరియా ం లు ఎంపికైనారు. అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను జహంగీర్ భాషా ఖాద్రి ఆదివారం గాంధీ రోడ్ స్కూల్లో అభినందించారు. జహంగీర్ పాషా ఖాద్రి మాట్లాడుతూ మా కింగ్ ఫోటో కం కరాటే ఇండియా ద్వారా గతంలో నేపాల్, దుబాయ్ ,సౌదీ అరేబియ జరిగిన అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని పథకాలు సాధించారని హైదరాబాదులో జరిగే ఈ పోటీలకు శ్రీలంక, నేపాల్ ,బంగ్లాదేశ్, భూటాన్, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి వెళ్లి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలకు మా అక్కడ మీద విద్యార్థులు ఎంపికైనందుకు హర్షం వ్యక్తం చేశారు.

ఐక్య ఉద్యమాల వల్లే సమస్యలు పరిష్కారం

• ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యల పరిష్కారానికి సమిష్టి తత్వమే మార్గం
• టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటి



మహబూబ్‌నగర్ :పోరాటాలే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో సమిష్టి తత్వమే విజయానికి మార్గమని,ఐక్య ఉద్యమాల వల్లే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ అభిప్రాయపడింది. ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటేష్, కె.రవికుమార్ లు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా ఉన్న సమస్యలపై అనేక పోరాటాలు చేశామన్నారు. నిరసనల ఫలితంగా నేటి ప్రభుత్వంలో కొంత మేరకు పరిస్కారం రావడం సంతోషకర మని రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలలకు ఉచిత విద్యుత్,స్వచ్ఛ కార్మికులను నియామక ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ఠం చేయుటకు విద్యాశాఖలో డిప్యూటీ డీఇఓ,ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.నర్శిములు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్,రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు,నాయకులు మన్యం,అజయ్, సుదర్శన్,కిష్ట్య నాయక్ లు పాల్గొన్నారు.

ఎంఈఓ శంకర్ నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ- కల్వకుర్తి


కల్వకుర్తి ఎంఈఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ ను కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్,యూటీఎఫ్ పూర్వపు జిల్లా అధ్యక్షులు ఏపీ మల్లయ్య తదితరులు పాల్గొని ఆయనకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీనియర్ నాయకులు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు పాల్గొని ప్రసంగించారు. నియోజవర్గంలో విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టీఎస్ ఈటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, లింగమయ్య, రామలింగం, రాధాకృష్ణ, ఎల్లయ్య గౌడు, పరుషరాములు, వెంకటేశ్వర గౌడ్, ఎంపీ వెంకటయ్య, మల్లికార్జున్, జంగయ్య, మహిపాల్, ఎల్లయ్య, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణ ప్రస్థానం

• రాష్ట్రాలు దాటుతూ మహాబలేశ్వరంలో పుట్టి...
• పాలమూరుకు ఎత్తు పల్లాలను కలుపుకుంటూ ముందుకు సాగుతున్న వైనం
• 1200 కిలోమీటర్లు ప్రయాణించి సముద్రంలో కలుస్తూ ...
• లక్షల ఎకరాలను సాగు భూమిలోకి తెస్తున్న కృష్ణ

1200 కిలోమీటర్లు ప్రయాణించి రెండు రాష్ట్రాల సాగు భూములను తడుపుతూ జలాశయాలను నింపుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణ మండలం తంగిడి దగ్గర మన జిల్లాలో అడుగుపెడుతుంది. ఇక్కడి నుడి శ్రీశైలం సాగర్‌ను తలపించే కృష్ణ లక్షలాది ఎకరాల సాగు భూములకు నీరు అందిస్తోంది. మహాబలేశ్వర్ లో పుట్టిన కృష్ణమ్మ మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్ చేరి అక్కడి నుండి గుంటూరు జిల్లా హంసలదీవి వద్ద బంగాళాఖాతంలోకి చేరుతోంది.





నవతెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కృష్ణమ్మ నడక ప్రారంభం నుంచి ముగింపు వరకు దాదాపు 1200 కిలోమీటర్లు గోదావరి తర్వాత కృష్ణమ్మ నది పొడవులో మూడో స్థానంలో ఉంటుంది. మహారాష్ట్ర కోయిన డ్యామ్ నుంచి ఆలమట్టికి చేరుకున్న కృష్ణ అక్కడి కర్ణాటక రాష్ట్రానికి సాగునీరు అందిస్తోంది. ఆలమట్టి నుంచి నారాయణపూర్‌కు 72 కిలోమీటర్లు 12 గంటల ప్రయాణం పడుతుంది.నారాయణపూర్ జూరాలకు 185 కిలోమీటర్లు 30 గంటలు సమయం పడుతుంది.

జూరాల మధ్యలో భీమా నది ..

జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 210 కిలోమీటర్ల దూరం 30 గంటల ప్రయాణం మధ్యలో తుంగభద్ర నది జోగులాంబ అలంపూర్ వద్ద కలుస్తుంది. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ 122 కిలోమీటర్లు 12 గంటలు సమయం పడుతుంది.సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ 188 కిలోమీటర్లు 24 గంటలో చేరుకుంటుంది. ఆల్మట్టి నుండి ప్రకాశం బ్యారేజీ వరకు 777 కిలోమీటర్లు వరద ప్రారంభంలో పట్టే సమయం పై విధంగా ఉంటుంది వరద కొనసాగిన తర్వాత ప్రవాహ వేగం పెరుగుతుంది . సమయం తగ్గిపోతుంది.కృష్ణ మహబూబ్‌నగర్ జిల్లాకు జీవనది లాంటిది. వందలాది గ్రామాలకు తాగునీరు లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తోంది. ముఖ్యంగా విద్యుత్ వెలుగులు శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా జిమ్ముతోంది.. కృష్ణ ఆధారంగా పెద్ద చిన్నవి కలిపి 50కి పైగా లిఫ్టులున్నాయి. సింగోటం జొన్నల బొగుడ గుడిపల్లి నార్లాపూర్ ఎల్లూరు జూరాల కోయిల్ సాగర్ నెట్టెంపాడు బీమా వంటి భారీ రిజర్వాయర్లను కృష్ణ నీటితోనే నింపుతారు. ప్రధానంగా వనపర్తి జిల్లా పరిధిలో ఉండే సప్త సముద్రాలు సైతం కృష్ణ నీటితోనే నింపడం విశేషం. కృష్ణ నీటి ద్వారా అనధికారిక లెక్కల ప్రకారం 10 లక్షల ఎకరాలకు పైగా సాగు అవుతుంది. జూరాల కెఎల్ఐతో పాటు తుమ్మిళ్ల వంటి ప్రాజెక్టుల కింద వరి పంటను అధికంగా సాగు చేస్తారు. కృష్ణ ఆధారంగా వేలాదిమంది మత్స్య కార్మికులు జీవనోపాధి పొందుతారు. మూడు వేలకు పైగా సహకార సంఘాలు ఉన్నాయి. ఒక్కో సహకార సంఘంలో వందకు పైగా సభ్యులు ఉంటారు. వీరంతా చేపల వృత్తిపై ఆధార పడి జీవిస్తారు. ముఖ్యంగా అత్యధికంగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపద కృష్ణ నది నుండి ఉత్పత్తి అవుతుంది అవుతుంది. లక్షలాదిమంది జీవనోపాధి అందించే కృష్ణా నది పాలమూరు జిల్లాకే తలమానికం అనడంలో అతిశయోక్తి కాదు.



జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం

• తెలంగాణలో ప్రపంచస్థాయి పర్యాటక ప్రదేశాలు ఎన్నో
• క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందిస్తాం
• రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవ తెలంగాణ.. మహబూబ్ నగర్

తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయని వాటి అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం టూరిజం స్టడీ టూర్ లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో.. పర్యాటక శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందం సరళా సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ%ౌ% తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని తెలిపారు. ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గడచిన పది సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై అధ్యాయనం చేస్తున్నామని వివరించారు. ఆసియా ఖండంలోనే రెండవదైన ఆటోమెటిక్ సైఫాన్ సిస్టం కలిగిన సరళా సాగర్ తో పాటు కోయిల్ సాగర్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా కురుమూర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘరెడ్డి, అనిరుధ్ రెడ్డి, మెంబర్ చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



జూరాలలో 34 గేట్లు ఎత్తివేత

• ఐదు యూనిట్ల కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
• జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద నీరు

నవతెలంగాణ- ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర ఆదివారం అధికారుల సమాచారం వరకు కర్ణాటక ప్రాంతంలో ఆలుమట్టి నారాయణపూర్ డ్యామ్ నుంచి స్వల్పంగా వరదనీరు తగ్గడంతో జూరాలలో కూడా స్వల్పంగా తగ్గింది. అదే తరుణంలో అగో ప్రాంతం నుంచి జూరాలకు వచ్చి చేరుతున్న వరద నీరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ప్రాంతం నుంచి 2 లక్షల 60 వేల క్యూసెక్కుల నీరు రాగా ప్రాజెక్టులో 34 క్రస్ట్ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి రెండు లక్షల 28వేల 830 నీరు గేట్ల ద్వారా వదులుతున్నారు. 4 టీఎంసీల 631 నీటిమట్టం ఉన్నట్లు అధికారులు తెలిపారు ప్రస్తుతానికి 317.860 నీటిమట్టం ఉన్నట్టు అధికారులు తెలిపారు నెట్టెంపాడుకు 750 ,కోయిల సాగర్ కు 315, లెఫ్ట్ కెనాలుకు 820, రైట్ కెనాలుకు 704 క్యూసెక్కుల నీరును వదులుతున్నారు. ప్రాజెక్టు మొత్తం మీద శ్రీశైలం జలాశయంలోనికి కాలువలకు రెండు లక్షల 52 వేల 987 క్యూసెక్కుల నీరును వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.



ఘనంగా మైసమ్మ బోనాలు

• దేవాలయంలో బోనమెత్తిన ఎమ్మెల్యే
• నేడు ఎమ్మెల్యే బాలానగర్ రాక

నవ తెలంగాణ - బాలానగర్

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నవాబ్‌పేట మండలం కాకర్లపాడు సమీపంలో గల మైసమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల పండుగలో హాజరైయ్యారు.. అమ్మ తల్లి ఈ సంవత్సరం పంటలో మంచిగా పండాలని, రైతులు సుఖంగా ఉండాలే అని దేవుని ప్రార్థించి ఎమ్మెల్యే పూజలు చేశారు. వివిధ మండలాలకు చెందిన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే బాలనగర్ రాక

బాలానగర్ మండల పరిధిలోని బాలానగర్ ఉత్యాల బీటీ రోడ్డు నుంచి మాచారం వరకు నూతనంగా బీటీ రోడ్డుకు శంకుస్థాపన వేయడానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనురుద్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిగుట్ట శంకర్ నాయక్ తెలిపారు. బాలానగర్ నుంచి పెద్ద రేవెల్లి వెళ్లే రోడ్డు నాణ్య తండా వరకు సమీపంలో గల నామతండా వరకు బీటు రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు.



మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాళ్ళ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడారు. మాదిగ ఉప కులాల 60 సంవత్సరాల కల నెరవేరిందని, ఏబీసీడీ వర్గీకరణతో న్యాయం జరుగుతుందని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 30సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి తెర పడిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ చేసుకునే వెసులు బాటును రాష్ట్రాలకు కల్పించిందని అన్నారు. అలాగే మందకృష్ణ మాదిగ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జైలుకు వెళ్లిన వారికి ప్రత్యేకంగా పూల మాలలు శాలు వాళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, కోళ్ల శివ రాష్ట్ర నాయకులు గూటం విజయ్, టైగర్ జంగయ్య, దగ్గుల బాలరాజ్, వడ్యాల విజయ్, బచ్చలకూర పరమేష్, కరటే శ్రీను మీదుంటి సురేందర్ దానం జగన్ రాజు, దానం బాలరాజు, కాళ్ళ ప్రసాద్, రవిశంకర్, సహదేవ్ రవి కాళ్ళ వరుణ్ తదితరులు వున్నారు.

హాస్టల్ లో హెల్త్ చెకప్ క్యాంపులను ఏర్పాటు చేయాలి

• మోడల్ స్కూల్ హాస్టల్‌లో నర్సు పోస్టుని భర్తీ చేయాలి.
• ఎస్ఎఫ్ఐ మండల కమిటీ



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్స్‌ని ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు వి.రాజేష్ మాట్లాడుతూ, మోడల్ స్కూల్ హాస్టల్ లో నర్స్ పోస్ట్ వేకెన్సీ ఉండడంతో విద్యార్థులకు ఎలాంటి జబ్బులు రోగాలు వచ్చిన విద్యార్థులే తమ సొంత పైసలతో బయటకి వచ్చి ప్రైవేట్ ఆస్పత్రిలో చూయించుకోవాల్సి వస్తుందన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న నర్సు పోస్ట్‌ని భర్తీ చేసి విద్యార్థులకు వైద్య సదుపాయాలు సకాలంలో అందజేయాలనీ అధికారు లను కోరారు.అలాగే అధికారులు చొరవ తీసు కొని కాలంతోపాటు వస్తున్న సీజనల్ వ్యాధుల నుండి విద్యార్థులను కాపాడేందుకు వారానికి ఒక్క సారైనా వైద్య బృందం నుంచి హెల్త్ చెకప్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే హాస్టల్స్ లో సరైన ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసి హాస్టల్ లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.కార్తీక్,రాజేష్,గణేష్,మహేష్. పాల్గొన్నారు.

సారా విక్రయిస్తే కఠిన చర్యలు: ఎక్సైజ్ సీఐ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని అమరచింత, ఆత్మకూరు, మదనాపూర్ మండలాల్లో సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ శ్రవణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో మంజునాథబార్‌తో పాటు మూ డు వైన్ షాపులకు అనుమతి ఉందన్నారు. వైన్‌షాపులకు పర్మిట్ రూమ్ అను మతి ఉన్నట్లు ఆయన తెలిపారు.. అలాగే మండలాల్లోని వివిధ సొసైటీలు, లైసెన్స్ పొంది కల్లు విక్రయాలు కొనసాగుతున్నాయన్నారు . అదేవిధంగా బెల్టు షాపులకు అనుమతి లేదని, ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. నెల రోజుల్లో మూడు కేసులు నమోదు చేసి విక్రయదారులను బైండోవర్ చేశామన్నారు. ఇటీవల అమరచిత మండలం చంద్రగట్టు, ఆత్మకూరు మండలంలోని బాలకిష్టపూర్ గ్రామాలలో 1,200 ఈత చెట్లు నాటినట్లు ఆయన తెలిపారు.

రహదారి పనులను త్వరగా పూర్తి చేయండి

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు నుంచి వనపర్తి వెళ్లే రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి అన్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్ కాలనీ సమీపంలో జరుగుతున్న పనులను ఆమె బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు పనులు చేపట్టగా అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పూర్తి కాలేదన్నారు. ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రె స్వామి, బీఆర్ఎస్ నాయకులు మేకల ఎల్లయ్య, బసవరాజు గౌడ్, సిద్ధిరాములు, వెంకటన్న గౌడ్, శ్రీధర్‌రెడ్డి, శేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-వనపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 7వ వార్డు పీర్లగుట్ట లో గల పంచముఖి ఆంజనేయ స్వామిని ఆదివారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలంతా ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రైతులు వేసిన పంటలు మంచిగా పండాలని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటొకటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నదన్నారు. ఇప్పటికే గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహాలక్ష్మి పథకం ద్వారా 500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత పథకం ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా పథకం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇప్పటికే అమలు చేశామన్నారు. మిగతా పథకాలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అన్ని వర్గాలను సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క రాములు, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కౌన్సిలర్ జంపన్న, ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, బాలస్వామి, కాలనీ వాసులు అరవింద నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరిదేవి ఆలయ సందర్శన



చౌడేశ్వరిదేవిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రం పీజేపీ క్యాంపు సమీపంలోని చౌడేశ్వరిదేవి ఆలయాన్ని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చౌడేశ్వరిదేవి ఉత్సవాల సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అలాగే పట్టణంలోని తొగట వీర క్షత్రియ ఆధ్వర్యంలో అమ్మవారికి ఎమ్మెల్యే మెగారెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, భాను ప్రకాష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రమణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

శాఖాహారంపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ సభ్యులు

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం హనుమాన్ పిరమిడ్ ధ్యానశక్తి ఆధ్వర్యంలో శాఖాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి వివరిస్తూ పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానంతో మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బంగ్లా ఆంజనేయ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శివరాములు, శ్రీనివాస్ గౌడ్, రఘుపతి రెడ్డి, పల్లవి, మంజుల, వెంకటేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన కంటి వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మిత్ర కంటిఆస్పత్రి సిబ్బంది

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని లిటిల్ బర్డ్ స్కూల్ సమీపంలోని బాలాంజనేయస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం మిత్ర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో కంటి వైద్య నిపుణులు దాదాపు 140 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, వెంకటేష్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరళాసాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

• పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం
• పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
• నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రాజెక్టు సందర్శన



సరళాసాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

నవతెలంగాణ- మదనాపురం

ఆసియా ఖండంలోనే రెండోదైన ఆటోమెటిక్ సైఫన్ సిస్టం గల సరళా సాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతమని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన ఎంపీ మల్లు రవి, ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి మండలంలోని శంకరమ్మపేట లోని సరళాసాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై అధ్యాయనం చేస్తున్నామని తెలిపారు. సరళాసాగర్‌లో ప్రాజెక్టు లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి బోటింగ్, ఏకో పార్కును ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నా మన్నారు. దీంతో పాటు ఉమ్మడి జిల్లాలోని కోయిల్‌సాగర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతా మన్నారు. టెంపుల్ టూరిజంలో భాగంగా కురుమూర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జి. మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, వాకిటి శ్రీహరి, అనిరుధ్‌రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, పర్ణికారెడ్డి, ఈర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు వంశీ చంద్ రెడ్డి, సంపత్ కుమార్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్ అబ్రహాం, ఇరిగేషన్ అధికారులు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు నాగన్న, జగదీశ్, కృష్ణ, ఖాజా మైనొద్దీన్, రామ చంద్రయ్య, రాఘవేంద్ర, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

• ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ
• విజయవంతమైన జిల్లా మహాసభలు



మహాసభలో మాట్లాడుతున్న అరుణ

నవతెలంగాణ- వనపర్తి

మహిళలు తమ హక్కుల సాధనకోసం ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జిల్లా అధ్యక్షురాలు ఉమా అధ్యక్షతన ఐద్వా మూడవ జిల్లా మహాసభలు నిర్వహిం చారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభల కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలన్నారు. నేడు మహిళలు దాడులు, లైంగిక దాడులకు గురవుతు న్నారని, సినిమాల్లో మహిళలను ఆట బొమ్మలుగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల రక్షణ కోసం ఎన్నోచట్టాలు చేసినా ఫలితం లేదన్నారు. చట్టాలోని లొసుగులు నేరస్తులకు రక్షణ కల్పిస్తున్నాయన్నారు. మహిళ అభ్యున్నతి కోసం సమాజంలో సమానత్వం ప్రతిరంగంలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయోద్యమం మొదలుకొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరా టం వరకు అనేక మంది మహిళలు చైతన్యంతో పోరాడారని కొనియాడారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత మాట్లాడుతూ మహిళలు లేని ఉద్యమాలు, పోరాటాలు లేవని వివన్నారు. ప్రభుత్వాలు మహిళ రక్షణ కోసం పనిచేస్తున్నామని ప్రకటిస్తున్నా ఆచరణలో విఫలమౌతున్నాయన్నారు. ప్రభుత్వాలు మహిళలకు సరియైన రక్షణ కల్పించక పోవడం వల్లే దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హక్కుల సాధన కోసం పోరా టాలే ఏకైక మార్గమని. మహాసభల్లో 20 అంశాలపై తీర్మాణం చేశారు. ఈ మహాసభల్లో వనపర్తి జిల్లా కార్యదర్శి లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి సువర్ణ, కవిత, శాంతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వాసభ్యులు

కొనసాగుతున్న ఆసుపత్రి భవనం మరమ్మతు పనులు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవనం మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల ఆస్పత్రిని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఆసుపత్రి పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయని, వర్షం వస్తే నీళ్లు వచ్చి ఇబ్బందులు తలెత్తు తున్నాయని ఆస్పత్రి సిబ్బంది వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ భవనం మరమ్మతు కోసం నిధులు మంజూరు చేశారు. దీంతో రెండు రోజుల నుంచి మరమ్మతులు పనులు చేపడ్తున్నారు. కాగా ఆసుపత్రి 1996లోనే ప్రారంభించిన ఆస్పత్రి భవనం అప్పుడే శిథిలావస్తకు చేరడమేందని పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

వైద్యుల నియామకం



విధుల్లో చేరిన వైద్యులు

ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు గత కొన్నేండ్లుగా వైద్య విధాన పరిషత్ వైద్యులను కేటాయించక పోవడంతో ఇప్పట్టి వరకు ఇన్‌చార్జి, డిప్యూటేషన్‌పైనే వైద్యులు విధులు నిర్వర్తించారు. శనివారం వైద్య విధాన పరిషత్ ఇద్దరు రెగ్యులర్ వైద్యులను నియమించగా వారు విధుల్లో చేరారు. విధుల్లో చేరిన వారిలో కిషోర్ జనరల్ సర్జన్, నవీన్ క్రాంతి, ఇద్దరు వైద్యులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని ప్రధాన గదులు, వసతులను, పరిశీలించారు.

విద్యార్థులకు తప్పని నడక

• బసు సౌకర్యం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులకు వేడుకోలు
• ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన



నవతెలంగాణ-ఆత్మకూరు

పాఠశాలలకు వెళ్లాలంటే 14 కిలోమీటర్ల నడక తప్పడం లేదని ఆత్మకూరు మండల పరిధిలోని మూల మల్ల గ్రామ విద్యార్థులు వాపోతున్నారు. గ్రామం నుంచి బస్సు సౌకర్యం కల్పించాలంటూ అధి కారులు, ప్రజాప్రతినిధులకు విన్న వించినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు గద్వాల డిపోకు చెందిన బస్సు ఉదయం గద్వాల్ నుంచి మూలమల్ల మీదుగా ఆత్మకురుకు వచ్చేదని, తిరిగి సాయంత్రం ఆత్మకూరు నుండి మూలముల మీదుగా గద్వాలకు వెళ్లే దన్నారు. ఈ బస్సును గత కొంతకాలంగా బస్సు రద్దు చేయడంతో పాఠశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయులు లేక కొన్ని తరగతులను తొలగించడంతో ఆత్మకూరులోని పాఠశాలకు వెళ్తున్నామన్నారు. బస్సు సౌకర్యం లేక పోవడంతో వానలో తడుస్తూ కాలినడకన పాఠశాలకు వెళు న్నామని విద్యార్థులు వాపోతున్నారు. సంబదిత అధికారులు చొరవ తీసుకొని బస్సును పునరుద్ధరించాలని కోరుతున్నారు. బస్సు రద్దుపై గద్వాల డిపో మేనేజర్ వేణుగోపాల్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా విద్యార్థులు గ్రామస్తులు బస్సును పునరుద్ధరిం చాలని కోరితే తిరిగి నడిపిస్తామని డిపో మేనేజర్ తెలిపారు.

ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలి

• కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్

నవతెలంగాణ- వనపర్తి

ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అధ్యక్షుడు ఎం.దేవన్న యాదవ్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పట్టెం నవీన్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దేవన్న యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రతిష్ట కోసం సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ చాలా కష్టపడ్డారని స్వయాన ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సోషల్ మీడియా పై పంచుకున్న నమ్మకాన్ని ఇంకా పెంచే విధంగా కష్టపడాలని సూచించారు. సోషల్ మీడియాలో కీలకమైన వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ వంటి యాప్‌లను సద్వినియోగం చేసుకొని పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి తెలియజేసే విధంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ పాతపల్లి చంద్రశేఖర్, అసెంబ్లీ కో ఆర్డినేటర్ ద్యారాపోగు వెంకటేష్, అసెంబ్లీ కో- కోఆర్డినేటర్ గడ్డం వినోద్, గోపాల్‌పేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ యం.ప్రవీణ్ కుమార్, పెద్దమందడి మండల కోఆర్డినేటర్ గట్టు రాజు, పెబ్బేరు మండల కోఆర్డినేటర్ శ్రీకాంత్, శ్రీరంగాపురం మండల కోఆర్డినేటర్ సొప్పరి రమేష్, చిన్నంబాయి మండల కోఆర్డినేటర్ జగదీష్,పానగల్ ఏ.రాజు, ఖిల్లా ఘణపురం కో కోఆర్డినేటర్ సయ్యద్ రెహ్మాద్, పెద్దమందడి కో కోఆర్డినేటర్ మల్లేష్, కో ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దేవన్నయాదవ్

యువకుల శ్రమదానం



శ్రమదానంలో పాల్గొన్న యువకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణ సమీపంలోని బంగారు మైసమ్మ ఆలయం వద్ద యువకులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో ఇక్కడికి వచ్చే సందర్శకులు అసౌకర్యంతో ఇబ్బందులు పడటాన్ని గుర్తించి పార్టీలకతీతంగా శ్రమదానంతో ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేశామన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు యువకులను అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలోని ఎనిమిదో వార్డు బుడగ జంగాల కాలనీకి చెందిన కళ్లెం సవరమ్మ మృతి చెందగా కౌన్సిలర్ విభూతి నారాయణ ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదివారం స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5వేలు అందజేశారు. పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి నగదు అందజేశారు. ఆయన వెంట డి.వెంకటేష్, బాలస్వామి, అశ్వ వెంకటేష్, సిరివాటి కృష్ణయ్య , విభూది చిన్న వెంకటయ్య , విభూతి ఈశ్వర్, గోపాల్, విభూతి చంద్రయ్య, కడమంచి మాసయ్య తదితరులు ఉన్నారు.

అలాగే 11వ వార్డు నాగవరం తండాలో సభావత్ నరసింహ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ఎమ్మెల్యే మెఘారెడ్డికి తెలుపగా స్పందించిన ఆయన రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఆగస్టు 05, 2024 | www.navatelangana.com

వయనాడ్ వరద బాధితుల కోసం..
విరివిగా విరాళాలు ఇవ్వండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్
వయనాడ్ వరద బాధితుల కోసం విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు కోరారు. ఆదివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో వయనాడు వరద బాధితుల సహాయార్థం రూ.5,451 విరాళాల నిధి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాల వల్ల కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చర్యలు విరిగిపడి బండరాళ్లతో కూడిన వరదలతో ఊళ్లకు ఊళ్లే ఊర్చుకుపోవడంతో సుమారు 300 మందికి పైగా మరణించడం జరిగింది. అదేవిధంగా కొన్నివేలమంది నిరాశ్రయులైనారు. కాబట్టి ప్రజలందరూ కూడా భాగస్వాములై వయనాడు బాధితుల సహాయం కోసం విరివిగా విరాళాలు సేకరించి కేరళ రాష్ట్రంలో గల వయనాడు వరద బాధితులకు పంపాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి శివ వర్మ, మండల నాయకులు బి బాల పిరు, జల్లాపురం సురేందర్, రాముడు, బత్తిని రాజు,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు నేడు చివరి తేదీ

- మండల వ్యవసాయ అధికారి గద్వాల సునీత

నవతెలంగాణ-ఉప్పునుంతల



రైతు బీమా పథకానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గద్వాల సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని, మండల పరిధిలోని నూతనంగా పట్టా పొందిన 771 పట్టాదారులు ఉండగా ఇప్పటికీ దరఖాస్తులు చేసుకున్న వారు 450 మంది, ఇంకా అప్లై చేసుకోని 321 పట్టాదారులు రైతు బీమాకు సంబంధించిన పత్రాలతో మండల వ్యవసాయాధికారి ఫోన్ నెంబర్ 7288894375 లేదా మీ దగ్గరలోని క్లస్టర్ ఏఈఓలను సంప్రదించి అప్లై చేసుకోవాలని పేర్కొన్నారు. 18ఏండ్ల నుంచి 59ఏళ్లలోపు రైతులు అర్హులని తెలిపారు. గతంలో దరఖాస్తులు చేసుకున్న వారు నామినీలో ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే కూడా ఈనెల 30 వరకు సరి చేసుకోవాలని పేర్కొన్నారు. కొత్తగా పట్టాదారు పాసుబుక్ వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతు రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అర్హులందరికీ విడతలవారీగా రుణమాఫీ అవుతుందన్నారు. సొసైటీ బ్యాంకులకు సంబంధించి ప్రతి సొసైటీ వద్ద ఒక నోడల్ అధికారిని ప్రభుత్వం నియమించిందని రైతులు నోడల్ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

పెబ్బేటి మల్లికార్జున్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బిజినేపల్లి
మండల కేంద్రంలోని తెలుగు మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పెబ్బేటి మల్లికార్జున్ హైదరాబాద్‌కు బదిలీ అయిన సందర్భంగా కృతజ్ఞత సభను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పెబ్బేటి మల్లికార్జున మాట్లాడుతూ తెలుగు మత్స్యకారులను చైతన్య పరుస్తూ జాతి పుట్టుకకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను, ముఖ్యమైన ఆధారాలను, జాతి బలాన్ని, జాతి బలహీనతలను తెలియపరుస్తు, జాతి ఆర్థిక అసమానతలను సామాజిక అసమానతలను ఎలా ఎదుర్కోవాలో రాజకీయపరంగా ఎలా చైతన్యం కావాలో లాంటి ముఖ్యమైన అంశాలను సూచించారు. అనంతరం మండల మస్యకార సంఘం అధ్యక్షులు తుమ్మల అలోజి మాట్లాడుతూ మల్లికార్జున జాతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయకులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెవిటి తిరుపతి, కానాపురం మిద్దె యాదయ్య, పాలెం బాలస్వామి, బోలె కృష్ణయ్య, బిజినాపల్లి పట్టణ మత్స్యకారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుని కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-వెల్దండ
బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజును వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, తగుళ్ల కొండల్ యాదవ్, జోగు రవి కుమార్లు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ పరిస్థితి నాయకుల పనితీరుపై జిల్లా అధ్యక్షుడు వారిని అడిగి తెలుసుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలంతా సమిష్టిగా కృషిచేసి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు ఆశాభావం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి మీవంతుగా కృషి చేయాలని మండల నాయకులు జిల్లా అధ్యక్షుని కోరారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాలు మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీకి చెందిన చించోల స్వామి(48) రోజువారి మేస్త్రీ పనికి వెళ్లి శనివారం రాత్రి అయినా తర్వాత ఇంటికి చేరుకోలేదని, ఆదివారం ఉదయం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఫిట్స్ వచ్చి చనిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య చించోల నారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



సీఎం సహాయనితో పేదలకు ఆర్థిక భరోసా

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ
తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం సహాయ నిధి ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామనికి చెందిన నేనవత్ తారసింగ్ నాయక్ పేరిట మంజూరైన రూ.16,500 సీఎం సహాయనిధి చెక్కును ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు సీఎం సహాయనిధి ద్వారా వారికి కావాల్సిన ఆరోగ్య రక్షణ లభిస్తుందన్నారు. యూసఫ్ పరిస్థితులలో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న ఆస్పత్రి బిల్లుల ఆధారంగా పేదలకు సీఎం సహాయని ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, తలకొండపల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్ రెడ్డి, ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాలిచీమల సతీష్, సుమన్ నాయక్, గురువయ్య మెండే శ్రీనుయాదవ్, బర్కం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్టు ఉన్నట్టా .. లేనట్టా..!

- జిల్లాలో 19 కోట్లు బకాయిలు
- ఆర్థిక సహాయం కోసం బాలింతల ఎదురుచూపులు

నవతెలంగాణ-అచ్చంపేట
నవజాత శిష్యుల సంరక్షణ కోసం, గర్భిణీలలో రక్తహీనత నివారించడానికి, బాలింతలకు పౌష్టికమైన ఆహారం తీసుకునేందుకు, ప్రధానంగా ప్రభుత్వ ఆస్పత్రిలలో డెలివరీలు పెంచేందుకు గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన కేసీఆర్ కిట్టు పథకం ఉన్నట్టా..! లేనట్టా..! అని లబ్ధిదారులు సందిగ్ధంలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పథకం పేరు మార్చైనా గర్భిణీల కు, బాలింతలకు న్యాయం జరిగే మీ పథకాన్ని కొనసాగించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 మండలాలు, 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేయించుకున్న మహిళలకు పదిహేను వేల రూపాయలు, 3 విడుతల వారీగా ప్రభుత్వం సహాయం అందిస్తుంది. బాలింతలకు, నవజాత శిశువులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడింది. 2022 ఏప్రిల్ నుంచి ప్రభుత్వం ఈ పథకానికి నిధులు కేటాయించడం లేదు. నాగర్‌కర్నూల్ జిల్లాలో



66,511 మంది ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసుకున్నారు. ప్రభుత్వం విడతల వారీగా అందించి ఆర్థిక సహాయం కోసం పేద మహిళలు, బాలింతలు ఎదురుచూస్తున్నారు. పిల్లలు పుట్టి 3, 4ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆర్థిక సహాయం అందడం లేదని బాలింతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేదలకు లబ్ధి చేకూర్చే పథకం నిర్వీర్యమయ్యిం ది. జిల్లా వ్యాప్తంగా 19 కోట్ల 95 లక్షల 17 వేల 500 పెండింగ్‌లో ఉన్నాయి. వైద్యాధికారులు నిధులు రాలేదని చేతులు ఎత్తేస్తున్నారు. డెలివరీ అయిన సందర్భంలో వైద్య సిబ్బంది బ్యాంకు ఖాతా వివరాలు తీసుకున్నారు. విడుతల వారీగా డబ్బులు అకౌంట్‌లో జమ అవుతాయని తెలిపారు. కానీ ఏళ్లుగా ఎదురుచూస్తున్న పడడం లేదని లబ్ధిదారులు వాపోయారు.

బడ్జెట్లో నిధులు కేటాయించలేదు..



ప్రభుత్వం మారింది. 2021 నుంచి బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే లబ్ధిదారులకు పంపిణీ అవుతుంది.
-స్వరాజ్యలక్ష్మి, వైద్య, ఆరోగ్య అధికారి నాగర్‌కర్నూల్ జిల్లా.

కిట్టులో ఉండే వస్తువులు..
బట్టలు, నాణ్యమైన బేబీ సబ్బులు, బేబీ ఆయిల్, బేబీ పౌడర్, దోమతెర, బొమ్మలు, న్యాప్‌కిన్‌లు, డైపర్‌లు 16 రకాల వస్తువులు ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం 2017-18 బడ్జెట్‌లో గర్భిణీలు, నవజాత శిశువుల కోసం కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, నవజాత శిశువులకు గర్భధారణ సమస్యలను నిర్వహించడానికి అవసరమైన కొన్ని వస్తువులతో కూడిన కిట్‌ను అందిస్తుంది. గర్భిణీలకు పౌష్టికాహారం అందజేయడంతోపాటు ప్రసవం తర్వాత పుట్టిన బిడ్డల సంరక్షణ కోసం ఈ పథకాన్ని రూపొందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మాడల్ పాఠశాలల రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్, డీఈఓ
- లేకుంటే కఠిన చర్యలు తప్పవు
- కళాశాల వసతి గృహాన్ని తనిఖీ



నవతెలంగాణ-వెల్దండ
మండల కేంద్రంలోని మాడల్ కళాశాల వసతి గృహంలో శనివారం విద్యార్థులు పురుగులన్న మాకొద్దంటూ ఆందోళన చేసిన నేపథ్యంలో మోడల్ పాఠశాలల రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస చారి, నాగర్‌కర్నూలు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆదివారం కళాశాల వసతి గృహానికి చేరుకొని తనిఖీ చేశారు. ఉదయం టిఫిన్ సమయానికి జిల్లా విద్యాధికారి వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాల సమయానికి మోడల్ పాఠశాలల రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస చారి కళాశాల వసతి గృహాన్ని మాడల్ కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలతో కలిసి సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి డిన్నర్



అందించాలని లేనిపక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వసతి గృహాలలో పేద, మధ్యతర గతి విద్యార్థులు చదువుకుంటారని, వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వాటిని అమలు పరిచేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రధానంగా వసతి గృహ ఇన్చార్జి అధికారి, వసతి గృహ కెర్ టేకర్ సమన్వయంతో మౌలిక వసతులు కల్పిం చాలని పేర్కొన్నారు. వసతి గృహ ఆవరణలో శుభ్రత పాటించాలని, ప్రధానంగా లైటింగ్, నీటి వసతి తదితర సమస్యలను వెంటనే తీర్చాలని వసతి గృహ అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో ఏఎన్ఎంను నియమించుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న పై అధికారులకు సమాచారం ఇచ్చి సమస్య పరిష్కారా నికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వసతి గృహ ఇంచార్జ్ స్రవంతి, మోడల్ కళాశాల ప్రిన్సిపల్ పుష్పలత, కేర్ టేకర్ స్వరూప సిబ్బంది ఉన్నారు.

కార్మికుల సంక్షేమం విస్మరిస్తే పుట్టగతులుండవు

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.బాలరాజ్
- 9 నుండి దేశవ్యాప్త కార్మికోద్యమానికి ఏఐటీయూసీ పిలుపు



నవతెలంగాణ-కందనూలు
కార్మికుల సంక్షేమం విస్మరిస్తే పుట్టగతులుండవని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న నియంత మోడీ సర్కారుకు సమరశీల కార్మిక పోరాటాలతోనే బుద్ధి చెబుతామని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.బాలరాజ్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగల్ విండో మినీ ఫంక్షన్ హాల్లో ఏఐటీయూసీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్మిక చైతన్య శిక్షణ తరగతులు రెండో రోజు కొనసాగాయి. ఈ కార్మిక చైతన్య శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో కోట్లాదిమంది అసంఘటిత కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక కార్మిక చట్టాలు అమలు కాక అత్యున్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు కూడా చెదలు పడుతున్నాయని తీవ్రంగా ధ్వజమెత్తారు. కార్మికుల హక్కుల సాధనకై దేశంలో 27 సార్లు కార్మిక వర్గం సార్వత్రిక సమ్మెలు జరిపి కార్మిక విధానాలను ఎండగట్టారన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఈనెల 9 నుండి దేశ వ్యాప్త కార్మిక ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర నేత సింగు నర్సింగరావు ప్రపంచీకరణ ఉదారవాద ఆర్థిక విధానాలు కార్మికులకుపై ప్రభావం అంశంపై, సీపీఐ రాష్ట్ర నేత ఉమా మహేష్ కులం, మతం, మతోన్మాదం శాస్త్రీయ దృక్పతం అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ, ఏఐటీయూసీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు తప్పెట కిరణ్, ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, గద్వాల జిల్లా అధ్యక్షులు బోయ ఆంజనేయులు, వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి మాసన, నారాయణపేట జిల్లా అధ్యక్షులు సి.హెచ్.కొండన్న, మహబూబ్‌నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సురేష్, ఉమ్మడి జిల్లా ఏఐటీయూసీ నాయకులు టి.శ్రీహరి, గోపాలకృష్ణ, భరత్, దేవానంద్, యం.రఘు, పి.వెంకటేష్, రమేష్, మొగులన్న, శ్రీనివాస్, గోపాల్, నరసింహ, అంజలయ్య, బాలపీరు, వాసు, తుపాకుల వెంకటేష్, యాదయ్య, రంగన్న, సరోజ, మన్నెమ్మ, అలివేల, నాగలక్ష్మి, అనంతలక్ష్మి ఉన్నారు.

స్నేహితుల దినోత్సవం రోజున అపశృతి

- శ్రీశైలం ఘాట్ రోడ్డులో అర్ధరాత్రి ఘోర ప్రమాదం
- చెట్టును ఢీ కొట్టిన కారు
- ముగ్గురు మృతి, ఒకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-అచ్చంపేట
నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని శ్రీశైలం ఘాట్ రోడ్డులో అర్ధరాత్రి ఘోర కారు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టారు. ముగ్గురు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల వివరాల ప్రకారం సాయి ప్రకాష్, కిషన్ కన్నయ్య, రమేష్, గణేష్ నలుగురు హైదరాబాద్‌లోని మహేందర్ షోరూంలో పనిచేస్తున్నారు. శ్రీశైలం 10 గేట్లు తెరిచి నీళ్ల వదులుతున్నారని చూడాలని ఆశతో నలుగురు యువకులు హైదరాబాద్ నుంచి కారులో బయలుదేరారు. శనివారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో వటువర్లపల్లి సమీపంలోని కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టారు. దీంతో సాయి ప్రకాష్, కిషన్ కన్నయ్య, రమేష్‌లు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న గణేష్‌ను ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను దోమల పెంటకు చెందిన రాములమ్మ ఫౌండేషన్ అంబులెన్స్‌లో అచ్చంపేట ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆదివారం సెలవు రోజు



కావడంతో శ్రీశైలం వెళ్లే భక్తులు, అదేవిధంగా శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తి దిగువకు నీరు వదులుతుండడంతో చూసేందుకు పర్యాటకులు, యాత్రికులు సందర్శకులు అధికంగా వస్తున్నారు. ఆరు కిలోమీటర్ల వరకు వాహనాలు ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ఘాట్ రోడ్డు వాహనాల రద్దీ తీవ్రంగా ఉంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అచ్చంపేట ఆస్పత్రికి చేరుకున్నారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదన పలువురిని కంటనీరు పెట్టించింది. స్నేహితుల దినోత్సవం రోజున ముగ్గురు స్నేహితులు చనిపోవడం ఈ ప్రాంతంలో తీవ్ర విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కస్తూర్బా విద్యార్థినులకు అస్వస్థత

- కొల్లాపూర్ ఆస్పత్రికి తరలింపు
- పాఠశాలను తనిఖీ చేసిన స్టేట్ కో-ఆర్డినేటర్ శిరీష, డీఈఓ



నవతెలంగాణ-పెంట్లవెల్లి
మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురుకాగా ఆదివారం రాత్రి సిబ్బంది కొల్లాపూర్ ఆస్పత్రికి తరలించారు. స్థానికుల వివరాల మేరకు ఉదయం అల్పాహారం అనంతరం 9గంటల సమయంలో కొందరు విద్యార్థినులకు వాంతులు విరోచనాలు కావడంతో సిబ్బంది ఆటోలో కొల్లాపూర్ ఆసత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి తిరిగి పాఠశాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం తర్వాత దాదాపు 18కి పైగా విద్యార్థినులు వాంతులు, విరోచనాలతో పాటు కడుపు నొప్పితో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న డీఈవో గోవిందరాజులు, కస్తూర్బా స్టేట్ కోఆర్డి నేటర్ శిరీష వైద్యాధికారులతో వచ్చి పరిశీలించారు. రాత్రి 8గంటల సమయంలో విద్యార్థినులను అంబులెన్స్ ద్వారా కొల్లాపూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. స్థానికంగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఫుడ్ ఫాయిజన్ అయనట్లు వారు ఆరోపించారు.



కాగా స్టేట్ కో-ఆర్డినేట ర్ శిరీష మాట్లాడుతూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకుంటా మని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడానికి కొల్లాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తున్నామని తెలిపారు.

మంత్రి జూపల్లి పరామర్శ..
కొల్లాపూర్ : ఫుడ్ పాయిజన్‌తో కొల్లాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను రాత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి ఘటన విషయాలను అడిగి తెలుసుకు న్నారు. దీనికి బాధ్యులైనవారిపై చర్య తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సోమవారం కస్తూర్బా పాఠశాలలు సంబంధించిన అధికా రులు, వంట సిబ్బంది, గురుకులాలకు కూరగాయలు, వంట సామగ్రి సరఫరా చేసే కాంట్రాక్టర్లతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు.





స్పందించిన పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-కోడేరు
మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రకు స్థానిక పంచాయతీ కార్యదర్శి రవితేజ స్పందించి బీసీ గురుకుల పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ నిండి విద్యార్థులకు దుర్వాసన వస్తుండడంతో ఆయన ఆదివారం ట్యాంకర్‌ను తెప్పించి సెప్టిక్ మురుగును తొలగింపజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ సీపీఐ(ఎం) బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లర్స్‌కే పరిమితమైన.. గ్రామ పంచాయతీ భవనం



నవతెలంగాణ-కోడేరు
మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవన నిర్మాణం పిల్లర్స్ వరకే పరిమితమై మిగిలిపోయిన దానిని తక్షణమే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సర్వేలో సామూహిక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పిల్లర్స్ వరకే పరిమితమై నిలిచిపోయింది. అధికారులు తక్షణమే స్పందించి ఈ భవనాన్ని పనులు చేపడానికి తగిలి చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. నాగులపల్లి బాట వైపు ఉన్న మన్నే సుబ్బమ్మ ఖాళీ స్థలంలో మురుగునీరు నిలిచిపోయి ఆ కాలనీ వాసులకు దోమల బెడద ఎక్కువై రోగాల బారిన పడుతున్నప్పటికీ అధికారులు ఆ నీరును తొలగించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ఆ నీటిని తొలగించాలని సంబంధిత యజమానిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నెలకొన్న వివిధ సమస్యలను అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న స్తంభాలను తొలగించి, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచే ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. ధరణి సమస్యలపై అధికారులు స్పందించి గ్రామసభ నిర్వహించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు గ్రామ శాఖ కార్యదర్శి వి.రవి, నాయకులు ఎస్.నరసింహ, పి.రాజు, మరాఠీ రాములు, పోడెండ్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ



నవతెలంగాణ-కందనూలు
రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణాజి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జూన్‌లో రైతుల ఖాతాల్లో పడాల్సిన రైతు భరోసా, నిధులు ఇప్పటివరకు పడలేదన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సబ్సిడీపై, వరి, వేరుశనగ, కందులు, మొక్కజొన్న, తదితర విత్తనాలు ప్రభుత్వం సింగిల్ విండో సొసైటీల ద్వారా సప్లై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య మాట్లాడుతూ రైతుల బతుకులు దినదిన గండంగా మారాయని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కి తీసుకొస్తే, మార్కెట్‌లో కాంటదారుల దోపిడీ, హమాలీల దోపిడీ, మధ్య దళారుల దోపిడీ ఎక్కువైందని, పంటలకు గిట్టుబాటు ధరరాక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం, రైతులు పండించే పంటలకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. డాక్టర్ స్వామినాథన్, కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, కౌలు రైతులకు, రైతు భరోసా ఇవ్వాలని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వం తిప్పి కొట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవులు గౌడ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బాలామురళి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్.శంకర్ గౌడ్, కే.శ్రీనివాసులు, కొండన్న గౌడు, నారాయణ, అంజనేయులు, నరేందర్ రెడ్డి, కోడెల కృష్ణయ్య రాములు పాల్గొన్నారు.

పోరాడితేనే రెండు పడక గదుల ఇళ్ళు : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

యాచిస్తే రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయరని తిరగబడి పోరాడితేనే రెండు పడక గదుల ఇళ్లను సాధించుకోగలమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డులలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులు జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతినిదులపై నమ్మకం ఉంచి లబ్ధిదారులు సహనంతో వేచి చూశారని అధికారులు ప్రజాప్రతినిదుల కార్యాలయాలు ఇళ్ల చుట్టూ ప్రదక్షణలు చేసిన వారికి కనికరం రాలేదన్నారు. కార్యాలయాలు ఇళ్ల చుట్టూ తిరగకుండా తిరగబడి పోరాడి పేదలు తమ డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగే కొద్ది స్థలాల కొనలేక ఇండ్లను నిర్మించుకోలేక పేదలు ఎన్ని ఇబ్బందులకు గురి అవుతారో స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం లబ్ధిదారుల వైపు నుంచి కూడా మానవతా ధృక్పథంతో ఆలోచించాలన్నారు. లబ్ధిదారులు అనుభవిస్తున్న బాధలను చూసి కూడా అధికారులు స్థానిక ప్రజాప్రతినిదుల మనసు కరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు తమ ప్రతిఘటన పోరాటాల ద్వారానే ఇల్లు సాధించుకోగలుగుతారని అన్నారు. రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయకపోడానికి గల కారణాలు ఏంటో లబ్ధిదారులకు బహిరంగంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు.1300 కుటుంబాలు 5200 మంది వ్యక్తుల జీవితాలను పణంగా పెట్టి పాలకులు అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య బాధ్యతరాహిత్యానికి లబ్ధిదారులు ఐక్యంగా ఉండి రెండు పడక గదులు సాధించుకోవాలన్నారు. లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేసేంతవరకు వారి ముందుండి చివరి వరకు సీపీఐ(ఎం) ఉద్యమిస్తుందని తెలిపారు కార్యక్రమంలో రామకృష్ణ ,ఎల్లప్ప ,రాజు పాల్గొన్నారు.

లక్ష 30 వేల చెక్కు అందజేత



నవతెలంగాణ- ఊట్కూర్

మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తోటనోళ్ల హన్మంతు భార్య తోటనోళ్ల జయమ్మ అనారోగ్య కారణం వలన కొన్ని నెలల క్రితం దూరదృష్టవశత్తు అకాల మరణం చెందింది మృతురాలు కుటుంబానికి ఒక భరోసా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి లేబర్ కార్డు ద్వారా బిఎంఎస్ (భారతీయ మజ్దూర్ సంఘం) కొత్తపల్లి బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ద్వారా మృతురాలు కుటుంబ సభ్యులకు రూ.1,30 వేల మంజూరు అయ్యాయి మంజూరైన చెక్కును అందజేశారు. సందర్భంగా బీజేపీ గ్రామ అధ్యక్షులు ఆర్ నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

బింగిదొడ్డి చెరువు నింపి సాగునీరు అందించాలి

- అఖిలపక్ష కమిటీ డిమాండ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బింగిదొడ్డి చెరువును నింపి సాగునీరు అందించాలని అఖిలపక్ష కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఐజ మండల కేంద్రంలోని అఖిలపక్ష కమిటీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సర్వసభ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ గతంలో ప్రతి సంవత్సరం నిండేదని ఆ చెరువుకు వచ్చే వర్షాధార వాగులు రిజర్వాయర్ వల్ల మూసుకుపోయాయని పైన తాటికుంట రిజర్వాయర్, ముచ్చోనిపల్లి, నాగార్‌దొడ్డి ఉన్నప్పటికీ బింగిదొడ్డి చెరువు ఎండిపోవడం దారుణమని దీనిని నింపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసిందన్నారు. ఐజకు వెంటనే డిగ్రీ కళాశాల మంజూరు చేయాలన్నారు. గత అనేక సంవత్సరాలుగా ఐజకు డిగ్రీ కళాశాల కావాలని కోరుతున్నా నెరవేరటం లేదన్నారు. దీంతో ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకు దూరమౌవుతున్నారని తెలిపారు. స్థలం ఉన్న శాంక్షన్ కాకపోవడం వల్ల డిగ్రీ కళాశాల ఆగిపోయిందని వెంటనే మంజూరు చేయాలని కోరారు. అయిజను రెవిన్యూ డివిజన్ ప్రకటించాలని ఐజ అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. ఐజ మండలంలో ప్రధాన రోడ్లు పులికల్, నాగులదిన్నె బ్రిడ్జి, మంత్రాలయం, రోడ్డు గత అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉంది. పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఐజ మండలం విద్యలో వెనుకబడి ఉందని ప్రభుత్వ సంస్థలు తగినన్ని లేవని గురుకుల పాఠశాల వచ్చిన ఇక్కడ నుండి తరలిపోయిందని, అయిజ పెద్ద మండలం ప్రభుత్వాలు విద్యపై శ్రద్ధ వహించాలని కోరారు.

గుండె పోటుతో వెంకటయ్య గౌడ్ మృతి



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలం లోని మంతన్ గౌడ్ గ్రామానికి చెందిన గీత సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్ ఆదివారం ఉదయం గుండే పోటు తో చనిపోయారు. ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాగనూర్ మండల అద్యక్షులు ఆనంద్ గౌడ్, శేఖర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్ ,వళ్లంపల్లి లక్ష్మణ్ , రాయ్ కోడ్ ఆనంద్, పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో నాగరాజ్,గద్వాల్ రవి, ల్యాబ్ మూర్తి, మైబు తదితరులు పాల్గొన్నారు

లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ - గట్టు



గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం లోని అమావాస్య సందర్భంగా మాచర్ల గ్రామానికి చెందిన బంగారం దుకాణం వారి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు దేవాలయం ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని ఉడుమల గిద్ద గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగాసీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి గ్రామ గ్రామాలే కనుమరుగయ్యాయని తెలిపారు. ఇప్పటిదాక 400మంది చనిపోయారన్నారు.అలాంటి కుటుంబాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉందన్నారు. పార్టీ పిలుపులో బాగంగా ఉడ్మలగిద్ద గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర సంతాపం తెలియజేశారు. అనంతరం బాదితకుటుంబాలకు రూ.4,080 లు విరాళాలు సేకరణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ప్రకాష్, పార్టీ సభ్యులు, మల్లేష్, కాశప్ప ,నరసింహ,గోపాల్, హన్మంతు, దామోహర్ గౌడ్, అశోక్, మల్కప్ప, వెంకటప్ప, రాజేందర్, యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల పర్యవేక్షణ కరువు



మండల పరిధిలో విద్య వ్యవస్థ కుంటూ పడే అవకాశం లేకపోలేదని రెగ్యులర్ ఎంఈఓ లేకపోవటంతో విద్య వ్యవస్థను పరిశీలించే దిక్కు ఇవ్వరు అంటూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

నవ తెలంగాణ- ఊట్కూర్

మండలంలో 47 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. పాఠశాలలకు సమయానికి ఉపాధ్యాయులు అందరూ హాజరవుతుందా లేదా అనే పరిశీలించే వారే కరువు కరువైపోయారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమయపాలనకు ఉపాధ్యాయులు పాఠశాలకు సకాలంలో హాజరు కాకపోతే విద్యార్థులకు సబ్జెక్టు విద్యాబోధనలు చెప్పటంలో అంతరాయం ఏర్పడుతుంది. దీనితో విద్యార్థులకు సబ్జెక్టు మీద ఇబ్బందులు తప్పటం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీలకు చెందిన పేద విద్యార్థులు ఎక్కువ శాతం చదువుకుంటున్నారు.మండలంలో సీఆర్పీలు ఉన్న పాఠశాలలు తనిఖీ చేసి పరిశీలించడంలో కొంతవరకు వెనుక పడిపోయారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని తినకుండానే ఇంటికి వెళ్లి ఇంట్లో తినే పరిస్థితి జరిగింది దీని బట్టి చూస్తే పర్యవేక్షణ లోపంకారంగానే వంట నిర్వాహకులు ఇష్టానుసారం వంట చేసినట్లు అర్థమవుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

రెగ్యులర్ ఎంఈఓ లేక..?

రెగ్యులర్ ఎంఈఓ లేకపోవటంతో పాఠశాలల కు తనిఖీలు కరువైపోయాయని విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు పేర్కొంటున్నారు రెగ్యులర్ గా ఉన్న ఎంఈఓ జూన్ నెలలో ఉద్యోగ విరమణ పొందడంతో గత నెల 26వ తేదీ నాడు మండలానికి ఫుల్ అడిషనల్ ఇంచార్జ్ ఎంఈఓగా గోపాల్ నాయక్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన దాదాపు జిల్లాలోని ఎనిమిది మండలాలకు ఇంచార్జ్ ఎంఈఓ పదవి బాధ్యతలు చేపడుతున్నట్లు సమాచారం దీనితో పాఠశాలలు తనిఖీ లు కరువైపోవటంతో పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత గల మధ్యాహ్న భోజనం అందటం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండలానికి రెగ్యులర్ ఎంఈఓ నియమించాలని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

రెడ్డెపాకుల శ్రీశైలం పాట.. ప్రజల చైతన్యమే బాట



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన రెడ్డెపాకుల శ్రీశైలం పేద కుటుంబంలో జన్మించి నేడు రాష్ట్ర స్థాయిలో పేరుగాంచిన కళాకారుడిగా ఎదిగాడు. బాల్యం ఒకటవ తరగతి నుంచి నాలుగో తరగతి వరకు గుడ్ల నర్వ ప్రాథమిక కొన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ఐదు నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి అదేవిధంగా ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదివి ఉత్తీర్ణత సాధించాడు.

కుటుంబ నేపథ్యం : ఇతను రెడ్డెపాకుల లక్ష్మమ్మ వెంకటయ్య దంపతులకు జన్మించాడు ఇతనికి ఒక అక్క చెల్లెలు తమ్ముడు ఉన్నారు. వారి సంసారిక జీవితంలో స్థిరపడ్డారు. శ్రీశైలం ఈ కళాకారుల నేపథ్యం వారి తండ్రి వారసత్వంగా వచ్చింది. తండ్రి జానపద కళాకారుడిగా ఉంటూ రాత్రి సమయంలో కోలాటం భజనలు చేస్తున్న సందర్భంలో ఇతను కూడా వారి తండ్రి వెంట వెళ్లి ఆ విధంగా వ్యక్తివెళ్లి ఆ విద్యను అభ్యసించిన వ్యక్తి ఇది వారి తండ్రి వారసత్వంగా వచ్చిన కళ ఈ సందర్భంలో తనకు ఉన్న కలను నైపుణ్యతను నేర్చుకోవాలని పట్టుదలతో మహాదేయంపేట జానపద కళాకారుడు జంగి రెడ్డి శిష్యరికంతో నేర్చుకున్న కళ తాను చేస్తున్న ప్రదర్శనకు ఆకర్షతుడై తన వెంట ఉంటూ ఈ కలలను నేర్చుకున్న వ్యక్తిగా ఈ మండలంలో ఉంటున్న శ్రీశైలం అదేవిధంగా రేలారేలే శివనాగు జల్లి కృష్ణ ప్రకాష్ వీరి టీంలో ఉంటూ తన ప్రతిభను కనబర్చారు. ఈ సమాజానికి తనదంటూ ఒక మార్కును వ్యక్తిగా నిలిచాడు.

వివాహం : ఇతను పుట్టిన సామాజిక వర్గం వేరు తన భార్య సామాజిక వర్గం వేరు అయినా తన మనసులోనూ ఒక్కటై దాంపత్య జీవితం సజావుగా సాగుతుంది. వీరికి ఒక అమ్మాయి సంతానంలో కుల మతాలకు అతీతంగా పెళ్లి చేసుకొని వారు నేడు ఈ సమాజానికి ఒక ఆదర్శంగా దంపతులుగా ఉంటున్న గతంలో తన భార్య గత ప్రభుత్వం లో ఉద్యోగం చేస్తూ ఇద్దరు సమాజాన్ని మేలు కోర్చే వ్యక్తులుగా కళాకారులుగా ఉంటూ చీకటి సమాజాన్ని మెలుకుతున్న దాం పత్య జీవితం వారిది ఇది నేటి సమాజానికి ఒక ఆదర్శంగా నిలవాలని కోరుతున్నాము.

అవార్డులు : ఆనాటి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అక్షర కిరణం నీటి ప్రాముఖ్యత యువజన ఉత్సవంలో ఉమ్మడి జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి తీసుకున్న వ్యక్తి అదే విధంగా జిల్లాలో వాటర్ షెడ్ బహిర్భూమి వంటి కార్యక్రమాలు తన ముద్ర వేసుకున్న వ్యక్తి శ్రీశైలం నేడు తనకు సంబంధించిన యూట్యూబ్ ఛానల్ ఆర్ఎస్ టీవీ మ్యూజిక్ ఛానల్ ద్వారా తన ప్రతిభను కనబడుస్తూ కళాకారులుగా కొనసాగిస్తున్నారు.నేటి సమాజంలో జిల్లాలో అంతర్జాతీయ పోతున్న జానపద కలలను అంతరించిపోతున్న సందర్భంగా కాపాడుకుందాం. అదేవిధంగా నేటి సమాజం యువత మద్యానికి బానిసలు అవుతున్న సందర్భంగా మన కళ్లను వాళ్లకు తన పాట ద్వారా మాట ద్వారా చైతన్య పరచాలని అతను తెలియజేశారు





ఘనంగా స్నేహితుల దినోత్సవం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నాయనోనిపల్లి మైసమ్మ దేవత ను దర్శించుకుని మొక్కు లు తీసుకున్నానంతరం స్నేహితులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సంద ర్భంగా రామన్ గౌడ్, జనార్ధన్ ,అనిల్, విష్ణు ,నిరంజన్ ,శివ రాజులు అనే స్నేహితులు స్నేహానికి గుర్తుగా అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా ఒకరినొకరు పలకరించుకుంటూ కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్స వాన్నిఘనంగా జరుపు కొన్ని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ తీపి గుర్తులు మరువలేనివని వారు అన్నారు.

8న చలో కలెక్టరేట్

-సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు

మక్తల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆగష్టు 8న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలు విజయవంతం చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ కిరణ్ పిలుపు నిచ్చారు.. మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్లో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ నాయకులు కె వెంకటేష్, పి. డి. యస్. యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ లు ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్లో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు ఏడు నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీ లు అమలు చేయలేదు. గత జనవరి నెలలో ఆరు నెలల క్రితం ప్రజా పాలన దరఖాస్తులను ప్రజలు సమర్పించారు.పేదలందరికీ కొత్త ఆసరా పింఛన్లను 4000, వికలాంగులకు 6000 పెంచి ఇస్తామని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు వ్యవసాయ కూలీలకు, సంవత్సరానికి 12,000 జీవన భృతిని ఇస్తామని రైతు భరోసాని ఎకరానికి 15000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు అనేకమంది పేదలు ఇల్లు లేక సొంత



స్థలాలు లేక గత 15 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేస్తామన్న ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామన్న ప్రజాపాలనలో విస్తృతంగా దరఖాస్తులు తీసుకున్నారు ప్రతి గ్రామంలో రైతులను ధరణి లో భూ సమస్యలు పరిష్కారం కాక నేటికీ సతమతమవుతున్నారు ధరణిని రద్దు చేస్తాం అన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమయ్యా అని రైతులు నిలదీస్తున్నారు నిరుద్యోగులందరికీ జీవన భృతి కల్పించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెందుకు ఆగస్టు 8వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి ఆగస్టు 21న చలో హైదరాబాద్ కార్యక్రమం లో జరిగే ఆందోళనలో పాలొనాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం డిమాండ్స్ తో కూడిన విజ్ఞాపన పత్రాన్ని మక్తల్ తహసీల్దార్ కి ఇచ్చారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు శేఖర్, పార్టీ నాయకులు అశోక్, పవన్, గోవిందు, నరేష్, రవి ,అయ్యప్ప, హరి పాల్గొన్నారు.

ఊట్కూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఈనెల 8న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీం నాయకులు చెన్నప్ప అన్నారు మండలం లోని వల్లంపల్లి ,అమీన్పూర్, ఓబులాపూర్ ,పగిడిమారి గ్రామలలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సలీమ్, డివిజన్ నాయకులు చెన్నప్ప, మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులకు ఎకరానికి 15వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇస్తామని భవన నిర్మాణ కార్మికులకు వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇస్తానని కొత్త పెన్షన్లు ఇస్తామని ,ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయిస్తామని ఎన్నో హామీలను ఇచ్చారు హామీలు నెరవేర్చేనందున ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆందోళనకు సిద్ధం కావాలన్నారు.ఆగస్టు 8న జరిగే కలెక్టరేట్లు ధర్నాలు ఆగస్టు 21 చలో హైదరాబాద్ కార్యక్రమం తరలి రావాలని పిలుపునిచ్చారు ప్రచార కార్యక్రమంలో ఓబులాపూర్, హనుమంతు ,జె వెంకటేష్ ,పగిడి మారి కృష్ణ, అంజప్ప, చిన్న రాజు ,సరోజనమ్మ ,గుర్మిట్కల్ ,నరసమ్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు



విద్యార్థుల్లో సృజనాత్మకను బయటికి తీయాలి

నవ తెలంగాణ- నారాయణపేట

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనకు ఆచారాత్మక రూపంలో ఇచ్చే నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఇన్స్పైర్ అవార్డుల నామినేషన్స్ ప్రక్రియకు విద్యార్థులు నమోదు సెప్టెంబర్ 15వ తేదీ వరకు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాల పరిధిలోని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రతి పాఠశాల నుండి 5 నామినేషన్లు నమోదు చేయాలని తెలియజేశారు. జిల్లాలోని మండల విద్యాధికారులు, యూపీఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రైవేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రిన్సిపల్, మోడల్ ప్రిన్సిపల్ అధికారులు, గురుకుల పాఠశాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నమోదు చేయగలరు. పాఠశాలలో విద్యార్థులకు ఐడియా బాక్సులు ఐడియా కొరకు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇన్స్పైర్ అవార్డు మనక్ యాప్ లేదా www.inspireawards-dst.gov.in వెబ్సైట్ ద్వారా నామినేషన్లను నమోదు చేయాలని ఎంపికైన ఆలోచనలకు విద్యార్థి యొక్క వ్యక్తిగత ఖాతాలో రు. పదివేలు రూపాయలు జమ చేయబడుతుందని గడువు లోపు నామినేషన్ పూర్తి చేయాలని ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి హెచ్. భాను ప్రకాష్ సెల్ నంబర్ 9440167947 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జీసిడిఓ పద్మ నలిని, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు మహేష్ కుమార్, శ్రీనివాస్, హరగోవింద్ సక్సేన, రాములు, సాయినాథ్, మల్లికార్జున్ జిల్లా విద్యాశాఖ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను శ్రీకాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికే ఫ్లగ్ మార్చ్

- ఇంచార్జ్ ఎస్సై ఎండి నవీద్




నవతెలంగాణ ఊట్కూర్

ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికే రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ ఎండి నవీద్ అన్నారు. జిల్లాఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం ఉట్కూర్ పరిధిలోని సమస్యత్మక గ్రామాలైన చిన్న పొర్ల పెద్ద పోర్ల గ్రామాలలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో, ఉట్కూరు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎండి జావిద్ మాట్లాడుతూ. గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు, మత ఘర్షణలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై భరోసా కల్పించాలన్నారు. అలాగే మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగినపుడు త్వరితగతిన చేరుకొని శాంతి భద్రతలను అదుపులో తీసుకోవడానికి ముందస్తు ఏరియాపై అవగాహన నిమిత్తం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు.కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కిషోర్ కుమార్ రావు, ఇన్స్పెక్టర్లు రవీంద్ర రోషన్, రాజు, ఉట్కూరు పోలీసులు, ఆర్ ఏఎఫ్‌ఫోర్స్ తది తరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

నవ తెలంగాణ - గట్టు



గట్టు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గట్టు మండల ఎస్ఐ మల్లేష్ అన్నారు. ఆదివారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..మండల కేంద్రం లో ఎక్కడ ఐనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలకు హెచ్చరించారు.రోడ్ల వెంబడి బహిరంగ ప్రదేశాల్లో కొంతమంది మద్యం సేవిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఇందుకోసం తాను ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలో అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణం చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సు లేకుండా ప్రయాణించే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై అన్నారు.

గొర్రెల కాపరిగా మారుతున్న చిన్నారులు

- ప్రమాదకరమైన పనుల్లో చిన్నారులు
- దేశంలో వెనకబడిన మండలం గట్టు మండలం



నవతెలంగాణ -గట్టు

గట్టు అత్యంత బాల కార్మికులు ఉన్న రెండవ రాష్ట్రం మన మన దేశం భారత దేశం రాజ్యాంగంలో రాసుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు అక్షరాస్యతలు మార్పు ఎందుకు తీసుకురాలేకపోతున్నామని ఎలా తీసుకురావాలో ఒక్కసారి ఆలోచిద్దాం సంవత్సరాలు గడిచిపోతున్న కొద్ది బాల కార్మికులను బడిలో అధికారులు సమక్షంలో బడిలో చేర్పిస్తున్నాం వాళ్ళు చదువుతున్నారని సంబరపడి పోతున్నాం అయినా అక్షరాస్యత పెరగడం లేదు ఎందుకని బ్రిటిష్ కాలంలో తీసుకొచ్చిన బాల కార్మికుల చట్టం ద్వారా 14 సంవత్సరపు లోపు పిల్లలను ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేయకూడదు అలాగే స్వతంత్రం భారతదేశంలో 1986లో కానీ మార్పులు తీసుకొచ్చి ప్రస్తుతం ఉండే చట్టంలో 14 సంవత్సరాల లోపల పిల్లలు ప్రమాదాకరమైన పరిశ్రమలలో కాదు ఎక్కడ కూడా పనిచేయకూడదు ఉదాహరణకు హెూటల్లో రెస్టారెంట్ మెకానిక్ షాపుల్లో షెడ్యూలలో ఇళ్లలో మండలంలోని అయితే కాలు గుణంగా వచ్చే పంటలు ప్రమాదంగా ప్రతి పొగాకు మిరప వంటి వాటిలోలు ఎక్కువగా చిన్నారులు పనిచేస్తున్నారు పత్తి పంట కోసం ఆ పంట పొలానికి తల్లిదండ్రులు తమ పిల్లలతో మూడు నుంచి నాలుగు నెలల నెలకు 12000 నుంచి 16,000 కూలి కోసం వదిలి వెళున్నారు విద్యకు చట్టం ప్రకారం తీసుకువచ్చిన ఇప్పటివరకు ఏలు గడిచిపోతున్నా కానీ దాని అమ్మలు మన మండలంలో పూర్తిగా అమలు అవుతున్నట్లు కనిపించడం లేదు దీని ప్రకారం ప్రభుత్వాలు అంగన్వాడీలు ద్వారా కూడా పిల్లలకు తగిన పౌష్టికాహారం విద్యకు అందించడానికి పెడుతున్న బడికి వెళ్లే వయసు అంటే 6 నుంచి 10 ఏళ్ల పిల్లలు పొలం పనులకు వెళ్ళవలసి వస్తుందన్నారు.కానీ తల్లిదండ్రులు ఆర్థిక సామాజిక కారణాలే అడ్డంకిగా మారుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సబ్జెక్టులలో చదివితేనే దాని వలన విద్యార్థులకు బతకడానికి జీవితంలో కావాల్సినవన్నీ నేర్చుకోలేకపోతున్నారు.